RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 4, సంచిక : 07 | ఆదివారం డిసెంబర్ 07, 2025 | పేజీలు : 6 వెల : రూ.3-00



4లో.. ఆర్డీవో లో నత్తనడకగా సాగుతున్న పనులు..!

# 27 స్పెషల్ సెషన్స్

- ☐ దేశవిదేశాల నుంచి ప్రముఖులు
- ☐ దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు తరహాలో సమ్మిట్
- ☐ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఎజెండా ఖరారు.. 8, 9న సదస్సు
- ☐ అంతర్జాతీయ ఆర్థిక సదస్సును ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళిక
- ☐ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పీఎం, వివిధ రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం
- ☐ 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్న రాష్ట్ర సర్కారు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 27 స్పెషల్ సెషన్స్ జరిగేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సదస్సును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. పీఎం, వివిధ రాష్ట్రాల సీఎంలకు ఇప్పటికే ఆహ్వానం అందించారు. సమ్మిట్ ఎజెండా ఖరారైంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సులా నిర్వహించేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై సెషన్లు జరగనున్నాయి. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు తరహాలో సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నారు.

**స్పెషల్ ప్యానెల్ డిస్కషన్స్**

రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరుగుతాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8 మధ్యాహ్నం ఒంటి గంటకు సదస్సు లాంఛనంగా ప్రారంభం కానుంది. దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలిరానున్నారు. ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ – సెమీకండక్టర్లు, విద్య ,వైద్యం, పర్యాటకం, సిక్యా ఎంటర్టైన్మెంట్, తాజ్ హోటల్స్ తదితరులు వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు చర్చల్లో పాల్గొంటారు. పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వంటి క్రీడా ప్రముఖులు ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పాల్గొంటారు. రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు క్రియేటివ్ సెంచరీ, సాఫ్ట్ పవన్ అండ్ ఎంటర్టైన్మెంట్ చర్చలో పాల్గొంటారు.

**నూతన ఆవిష్కరణల దిశగా ప్రణాళిక**


తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు వేదికగా ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యమెంట్ ను ఆవిష్కరిస్తుంది. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ఈ డాక్యుమెంట్లో పొందుపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు.

**ఏర్పాట్లను సమీక్షిస్తున్న సీఎం రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వయం చేస్తున్నారు. దావోస్‌లో ఏటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ను తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు.

## రక్షణ వాణిజ్యం ఇంధన ఒప్పందాలు


- పుతిన్ - మోదీ భేటీ కీలక ఒప్పందాలు
- పౌర - లాజిస్టిక్, అణు, కార్మిక ఒప్పందాల చర్చలు



**న్యూఢిల్లీ, వేద న్యూస్ :**

రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్ పర్యటించారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ఆయన సమావేశమై, ఇరుదేశాల మధ్య వ్యహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు రక్షణ, వాణిజ్యం, ఇంధనం, సాంకేతికతతో సహా కీలక రంగాల్లో పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. 'రికార్సిప్రొకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్' ఒప్పందం ప్రకారం ఇరు దేశాల ౼ వినియోగించుకోవచ్చు.ౘా-400 స్క్వాడ్రన్ల అదనపు డెలివరీలు, ౘఖ-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌లు, ౘా-500 అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ షీల్డ్ వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిగాయి. మేక్ ఇన్ ఇండియా చొరవ కింద ఏకే-203 రైఫిళ్లు, బ్రహ్మోస్ క్షిపణులు, రష్యా నుంచి సరఫరా అయ్యే రక్షణ పరికరాల విడిభాగాలు, ఇతర ఉత్పత్తుల ఉమ్మడి తయారీని ప్రోత్సహించేందుకు ఇరుపక్షాలు అంగీ కరించాయి. 2024-25 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 68.7 బిలియన్లకు చేరగా, 2030 నాటికి 100 బిలియన్లకు పెంచాలని నిర్ణయించారు.కుడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి సంబంధించి, చిన్న రియాక్టర్ల తయారీపై చర్చలు జరిపారు. ఇరు దేశాల పౌరులు తాత్కాలికంగా పని చేసేందుకు తాత్కాలిక కార్మిక కార్యకలాపాల ఒప్పందంపై కూడా సంతకాలు జరిగాయి. రష్యా పౌరులకు 30 రోజుల ఉచిత ఇ-టూరిస్ట్ వీసా, అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరే అవకాశాన్ని కూడా భారత్ అందిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.

## సామాజిక తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని సామాజిక తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు వేస్తుందని వరంగల్ లో శనివారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశం, సమాన హక్కులు అందరికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకుని, ఆయన చూపి ంచిన విద్యాసాధన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సురేఖ తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి అధికారం, హక్కులు కలిగేలా చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపించిన మార్గం తమ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. పేద, బలహీన వర్గాల అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి విద్య, ఆరోగ్యం, ఉపాధి అందేలా కృషి చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని మంత్రి తెలిపారు. భారత రాజ్యాంగ శిల్పిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు అపారమని అన్నారు. సమాజంలో విద్యా, అవగాహన, హక్కుల గురించి ప్రజలకు అంబేద్కర్ అందించిన ప్రేరణ నేటికీ మార్గదర్శకమని చెప్పారన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందన్నారు. అంబే ద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి దిశగా సమన్వయం

- ☐ మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్ కు ఆహ్వానం
- ☐ అధికారిక ఆహ్వాన పత్రం అందజేత కార్యక్రమం జిల్లా నాయకుల సమక్షంలో సమావేశం

**కరీంనగర్, వేద న్యూస్ :**



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్ కు అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చైతన్యపురి శక్తి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇద్దరు నేతలు పాల్గొన్నారు. పెద్ద స్థాయి సమ్మిట్ కు కేంద్ర భాగస్వామ్యం అవసరమన్న దృష్టితో ఈ ఆహ్వానం అందజేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దిశగా జరగబోయే చర్చలు రాష్ట్రానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర సహాయ మంత్రి హాజరు ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత

మిగతా 3వ పేజీలో..

## గుమ్మడి నర్సయ్య జీవితంపై సినిమా ప్రారంభం



3లో..

- ☐ కార్యక్రమంలో పాల్గొన్న కవిత కళ్వకుంట్ల
- ☐ ఆదివాసీ నాయకత్వానికి గౌరవ సూచకంగా చిత్రం
- ☐ యువతకు స్ఫూర్తి అవుతుందని ఆకాంక్ష

# 63వ హెూమ్ గార్డ్స్ రైసింగ్ డే పరేడ్‌లో ఎస్పీ

**వేద న్యూస్, మెదక్:**



జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 63వ హెూమ్ గార్డ్స్ రైసింగ్ డే పరేడ్‌లో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డ్స్ సిబ్బందికి రైసింగ్ డే శు భాకాంక్షలు తెలియజేశారు. హెూమ్ గార్డ్స్ వ్యవస్థ 1946లో ముంబై వరద విపత్తులో కీలక సహాయక చర్యల్లో పాల్గొనడం ద్వారా ప్రారంభమై, అప్పటి నుంచి దేశవ్యాప్తంగా శాంతి - భద్రతల పరిరక్షణలో విశిష్టమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో ప్రస్తుతం 142 మంది హెూమ్ గార్డ్స్ సిబ్బంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతలు, కమ్యూనిటీ పోలీసింగ్, పండుగల బందోబస్తు, ఎన్నికల సమయంలో భద్రతా బాధ్యతలు వంటి కీలక రంగాల్లో హెూమ్ గార్డ్స్ పాత్ర అపూర్వమని ఎస్పీ ప్రశంసించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాలను ఎస్పీ వివరించారు. డ్యూటీ అలౌన్సు రూ.921 నుండి రూ.1000కు పెంచినట్లు, ట్రాఫిక్‌లో పనిచేసే సిబ్బందికి అదనంగా 30 శాతం అలౌన్సు అందుతున్నట్లు తెలిపారు. పరేడ్ అలౌన్సును రూ.100 నుండి రూ.200కు పెంచడం జరిగిందని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం విధి నిర్వహణలో మరణించిన శివరాం, మహేందర్ కుటుంబాల కు రూ.5 లక్షల చొప్పున పోలీస్ శాఖ తరపున సాయం అందించినట్లు చెప్పారు. వర్షాకాలం, శీతాకాలాల్లో సిబ్బంది సౌకర్యార్థం వూలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. హెూమ్ గార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన సిబ్బందికి ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందిని ప్రశంసిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, నరేందర్ గౌడ్, ప్రసన్న కుమార్, రంగా నాయక్ సీఐ లు, జర్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మహేష్, కృష్ణ మూర్తి, శైలేందర్, రామకృష్ణ, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# బోధించు..సమీకరించు..పోరాడు

**- తరాల రాజమణి**

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలంగాణ రమాబాయి ఉమెన్స్ పెడరేషన్ అధ్యక్షురాలు తరాల రాజమణి కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి తెలంగాణ రమాబాయి ఉమెన్స్ పెడరేషన్ అధ్యక్షురాలు తరాల రాజమణి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కరీమాబాద్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలోని వార్డ్ మహిళలకు, పిల్లలకు అరటి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రమాబాయి ఉమెన్స్ పెడరేషన్ అధ్యక్షురాలు తరాల రాజమణి మాట్లాడుతూ హక్కుల కంటే బాధ్యతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళిగా వారు పేర్కొన్నారు. అంబేద్కర్ వల్లే నేడు స్త్రీ పురుషులకు సమాన హక్కులు వచ్చాయన్నారు. ఆడవారు వంటి ఇంటి కి పరిమితం కాకుండా మహిళలు అని రంగాల్లో రాణించాలని దానికి చదువు తప్పని సరి అని బోధించు.. సమీకరించి..పోరాడు అనే విధంగా ప్రతి ఒక మహిళ కూడా అన్ని రంగాలలో పురుషులకు సమానంగా ఉన్నారు. ఆ మహనీయుడి వర్ధంతి, జయంతి ఇంకా పెద్ద ఎత్తున్న వాడ వాడల ప్రతి ఒకరు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు ఎరుకల కళావతి, నాగమణి, నవనీత, స్వరూప, రజిత, రాధిక, సంగీత, చంద్రకళ, నదియా, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**వేద న్యూస్, పెద్ద శంకరంపేట :**



పెద్ద శంకరంపేట్ ఎన్ హెచ్ 161 జాతీయ రహదారి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జంబికుంట సర్వీసు రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి సంబంధించిన వివరాలు తెలియలేదన్నారు. మృతి చెందిన వ్యక్తి ప్రస్తుతం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. ఎవరైనా మృతి చెందిన వ్యక్తిని గుర్తిస్తే పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో 8712657924, 8712657884 ఇట్టి ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు

**వేద న్యూస్,బోయినిపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్, వర్ధంతి సందర్భంగా ఎంతో ఘనంగా ఆయన స్మరించుకొని భారత రాజ్యాంగ స్ఫూర్తిదాత, నవ భారత నిర్మాణ కర్త, అయినటువంటి గొప్ప ప్రపంచ మేధావి అయినటువంటి అంబేద్కర్,కి నివాళులర్పించారు. భారతదేశంలో చూసుకుంటే ఒక వైపు మతోన్మాదం, పెంచి పోషిస్తూ, భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా, కుల వివక్ష, అంటరానితనం, పెంచి పోషించే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదులను పెంచి పోషిస్తుంది. ఈ క్రమంలో యావత్ ప్రజానీకం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిస్తూ ఈ జరగబోయే స్థానిక సంస్థల సర్పంచి ఎన్నికల్లో గ్రామ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని, నీతి నిజాయితీగా వ్యవరించే వ్యక్తిని, గ్రామాన్ని అభివృద్ధిపరిచే వ్యక్తిని ఎన్నుకోవాలని డబ్బుకు, మద్యానికి, ఓటును అమ్ముకుని మన భవిష్యత్తు, మన గ్రామ భవిష్యత్తును, అంధకారం చేసుకోవద్దని నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకోవాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, చిలువేని రాజు,మర శ్రీకాంత్, మర రంజిత్ కుమార్, ర్యాగల లచ్చయ్య, ఇటిక్యాల వీరేశం, గడ్డి మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు




**వేద న్యూస్, బెల్లంపల్లి :**

బెల్లంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ 70వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పార్టీ నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమానికి రొడ్డ తులసీ దాస్, శ్యామ్ మాజీ కౌన్సిలర్ పోతరాజుల శ్రీనివాస్,మాజీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,మత్తమారి,శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,పీక లక్ష్మణ్ గంధం రమేష్, మహమ్మద్ అప్సర్ పాష డొలకాసి, సత్తయ్యసీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరైయ్యారు.

# డాక్టర్ అంబేద్కర్ కి ఘన నివాళి

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కుల సంఘాలు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మన దేశానికీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన అందశ్రప్రాయమైన సేవలను గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరశీ డిసెంబర్ 6న మహాపరినిర్వహణ దివస్ స్మృత్యశీజలి జరుపుకుంటారు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గొప్పతనం అయన బహుముఖ ప్రతిభ భారత రాజ్యాంగ నిర్మాత న్యాయవాది ఆర్థికవేత్త రాజకీయ నాయకుడు సంఘ సంస్కర్త దళిత మహిళా కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. కుల వివక్ష నిర్మూలనకు సామజిక సమానత్వానికి, అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ “పితమహుడు“గా పేరు పొందారు అని చెప్పారు.అంతే కాకుండా అంటరానితనం కుల వివక్ష వంటి సామాజిక దూరా చారాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు. న్యాయవాదిగా ఆర్థికవేత్తగా దేశానికీ విశేష సేవాలాందించారు అని అన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రభావశాలురైనా మేధావులలో ఒకరిగా గుర్తింపు పొందారు. లండన్ విశ్వవిద్యాలయంలో తన పీహేచ్ డీ ని చాలా తక్కువ సమయంలో పూర్తి చేశారు. స్వాత్రంత్ర భారతదేశం మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామల తుక్కారం, మాజీ యంపీటీసీ పొనకంటి చిన్న వెంకట్, మామిడి సురేష్ రెడ్డి, ,గుజ్జరి ప్రకాష్, బోయిని కరెన్న, తుమ్మల సామెల్, ఏ వై ఎస్ యూత్ సభ్యులు, కిషోర్,గణేష్, రాజేష్, రాకేష్,నరేష్, తిరుమలేష్, సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**- దళిత రత్న నమిండ్ల చిన్న స్వామి**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నేడు న్యాయం జరుగుతుందంటే అందుకు కారణం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా దళిత రత్న నమిండ్ల చిన్న స్వామి అన్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ జాని పీరీలు వద్ద అంబేద్కర్ పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఎఫ్సీఐ గోదాం సర్కిల్ వద్ద అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సభ అధ్యక్షత వహించిన ఇసం పెల్లి సాంబయ్య అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్న స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాల స్వరం బలంగా వినిపిస్తుందంటే అందుకు కారణం కూడా అంబేద్కర్ అని తెలిపారు. అంతే కాకుండా బడుగు, బలహీన వర్గాల వారికి రక్షణ లభించడం వెనక ఆయన చేసిన కృషి ఎనలేనిదనే అభిప్రాయాన్ని వెల్లిబుచ్చారు. సమాజంలో పేద, అణగారిన వర్గాలకు గౌరవం దక్కేలా చేయడంలో రాజ్యాంగం పాత్ర అమోఘమని వర్ణించారు. అంతేకాకుండా పేద వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దల బాబు, 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ దుపాకీ సంతోష్ కుమార్, వల్లెం సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, కార్యదర్శి ఇసంపల్లి కరుణాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇసంపెల్లి లక్ష్మి, గాడుదుల రాజు,




ఎండి సలీం, ఎండి యాకూబ్, చింతం వెంకటేష్, ఇసంపల్లి ప్రభాకర్, శృతి, సృజన్, సాల్మన్, అజయ్, పాస్టర్ శ్రీనివాస్ ఇసంపెల్లి, మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో షాపింగ్ మాల్స్, బస్టాండ్లు, వేములవాడ దేవస్థానం,అగ్రహారం దేవస్థానం, మసీదులు తదితర ప్రదేశాల్లో పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి అనుమా నాస్పద వస్తువులు , వాహనాలు, ప్యాకేజీలు, సంచులు, లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా_డుతూ ప్రజల సహకారం ఉంటేనే భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగల మని, అను మానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కని పించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిల్లా పోలీస్ శాఖ 24 గంటలూ ప్రజల రక్షణలో కట్టుబడి ఉంటుందని తెలి పారు.

# గ్రామాభివృద్ధే నా లక్ష్యం

**- సర్పంచ్ బరిలో ఇందూరు సునీత- ఇందూరు చంద్రశేఖర్ దంపతులు**

**వేద న్యూస్, రుద్రూర్ :**



గ్రామాభివృద్దె నా లక్ష్యమని ఇందూరు సునీత - ఇందూరు చంద్రశేఖర్ దంపతులు అన్నారు. ఇందూరు చంద్రశేఖర్ కాంగ్రేస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా కార్యకర్తగా ఉంటూ రుద్రూర్ మండలంలో కాంగ్రేస్ పార్టీ అంటే ఇందూరు చంద్రశేఖర్ అనే విధంగా పేరు తెచ్చుకొని రుద్రూర్ గ్రామానికి 10 సంవత్సరాలు సర్పంచ్ గా విశేషమైన సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం ఆయన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీకి సేవలందిస్తున్నారు. ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలో అధిక సంఖ్యలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడం జరిగిందని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న గల్లీలలో మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. ఇందూరు చంద్రశేఖర్ గారే ప్రత్యేక చొరవతో గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహకారంతో “ప్రేరణ స్టడీ సెంటర్” ను ఏర్పాటు చేసి ఎందరో నిరుద్యోగులకు చదువుకోవడానికి అవకాశం కల్పించారు. దీని ద్వారా 35 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం జరిగింది. అలాగే గ్రామపెద్దల సహకారంతో గ్రామ ప్రజల తోడ్పాటుతో “దేవిదాస్ రావు గోశాల” ను ఏర్పాటు చేసి దాన్ని సజావుగా నడుపడంలో క్రియాశీలకమైన పాత్రను నేటికి పోషిస్తున్నాడు. సర్పంచ్ గా 10 సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీలో ఉన్నప్పుడు అప్పటి అధికార పార్టీ బి.ఆర్.యస్ ఎన్ని ప్రలోబాలకు గురిచేసిన తనను నమ్ముకున్న కార్యకర్తలు అన్యాయానికి గురి కావద్దని, ధనాశకు, పదవీకాంక్షకు లొంగకుండా తనను నమ్మిన కార్యకర్తల కోసం, తన కన్న తల్లి లాంటి కాంగ్రేస్ పార్టీకోసం పార్టీనే అంటిపెట్టుకున్నాడు. రుద్రూర్ మండలంలో గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ఏకైక నాయకుడు ఇందూరు చంద్రశేఖర్ అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, గ్రామస్తుల తొడ్పాటుతో రుద్రూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహృదయంతో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# తిమ్మాపురంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా 43వ డివిజన్ తిమ్మాపురం గ్రామంలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు విద్యపాక ఎల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత కాలంలో ఎన్నో అవమానాలను తట్టుకుని భారత ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాలను అందించాలని దృఢ నిశ్చయంతో భారత రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టి ప్రతి పౌరుడు దేశంలో సమానత్వంగా సమాన అవకాశాలు పొంది ప్రజలందరూ తమ హక్కులను తెలుసుకొని అభివృద్ధిలోకి రావాలని ఎన్నో వాటర్ పొట్టని ఎదుర్కొని అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టారు. కాబట్టి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుండి నడవాలని రాజ్యాంగాన్ని కాపాడుకొని అంబేద్కర్ కు ఘనమైన నివాళిని అర్పించాలని ముఖ్య అతిథులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా అంబేద్కర్ సీనియర్ నాయకులు ఇల్లందుల రవి స్థానిక అంబేద్కర్




యువజన సంఘం ఆర్గనైజర్ కొమ్ము భాస్కర్, ఇనుగాల సునీల్, స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షులు జోగు శ్రీనివాస్, 43వ డివిజన్ జి డబ్ల్యూఎంసి జవాన్ ప్రశాంత్, స్థానిక జిడబ్ల్యూఎంసి సిబ్బంది మరియు అంబేద్కర్ సంఘం నాయకులు ప్రజలు పెద్దలు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐజేయూ నేతలను సత్కరించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు

**వేద న్యూస్, హనుమకొండ :**

నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ,తోట సుధాకర్,సంగోజు రవి, టీయూడబ్ల్యూజే- ఐజేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్,మట్ట దుర ్గప్రసాద్‌లను శాలువాలతో సత్కరించి మెమోంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలం దించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసు కున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే విరహత్ అలీ, రాంనారాయణ గార్ల నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కోసం పనిచేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే- ఐజేయూ మాత్రమేనని అన్నారు. క్లబ్ లో



అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రె టరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు ఎండీ నయీం పాషా,విజయరాజ్, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు సోమనర్సయ్య, రాజేంద్రప్రసాద్,సంపత్ రావు,పాషా, తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశ అభ్యున్నతికి పాటుపడాలి

## – ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్

**వేద న్యూస్, శాయంపేట:**



బడుగు, బలహీన వర్గాలకు గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతల రవిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. కుల, మత బేధం లేకుండా ప్రతీ ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ అన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారన్నారు. గ్రామాల్లో కుల, మత అనే బేధాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. భారతీయులకు ఆరాధ్యుడు బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత భారతదేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామెరకొండ కొమురయ్యా, రాజ్ మహ్మద్, విజయ, రాజు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు తొలగింపు

**వేద న్యూస్, వరంగల్ :**



వరంగల్ పరిధి ఆర్టిఓ ఆఫీస్ కూడలి నుండి బెస్థం చెరువు మధ్య అక్రమంగా రోడ్డుకు ఇరు వైపుల నిర్మించిన అక్రమ నిర్మాణాలను బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీలోద్దిన్ మాట్లాడుతూ ఆర్టి ఓ క్రాస్ రోడ్ నుండి బెస్థం చెరువు ప్రాంతం లో అక్రమ నిర్మాణాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్,బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అక్రమంగా నిర్మించిన షెడ్‌లను తొలగించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ అవినాష్ టిపిబిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది

## – కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

**వేద న్యూస్,శాయంపేట:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల నాయకులతో కలిసి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చి రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, బాసని శాంత, రేణిగుంట్ల సదయ్య, రాజ్ కుమార్, మారెపల్లి కటయ్య, వరదరాజు, రాజేందర్, వలుపదాసు రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల కోసం పోలీసుల కవాతు

**వేద న్యూస్, రుద్రూర్ :**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్ గ్రామంలో శాంతియుత ఎన్నికల కోసం బోధన్ ఏసీపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పోలీసుల కవాతు నిర్వహించారు. గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా సాగేందుకు పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. ఈ కవాతులో అధికారులు పాల్గొని ఎన్నికల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ధైర్యంగా, ఎలాంటి భయం లేకుండా పాల్గొనాలని ప్రజలకు నమ్మకం కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాజు, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సై పి.సాయన్న, పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

# ఏకశిలా డిజి స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఏకశిలా డిజి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఇంచార్జి మేడం స్వప్నలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్య సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అందరికి స్వయం పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కాగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వాళ్ల ఎక్స్పిరియన్స్ ను తోటి విద్యార్థులతో షేర్ చేసుకోవడం జరిగింది. డీఈఓగా లతాశ్రీ, ఎంఈఓగా సాత్విక, డైరెక్టర్ గా వరుణ్ తేజ్, వైస్ ప్రిన్సిపాల్ గా మహంత్ వ్యవహరించి పరిశీలించడం,తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధి దిశగా సమన్వయం



ను తీసుకొస్తుందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మెడిపల్లి సత్యం, ప్రాంతీయ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాల స్థాయిలో సమ్మిట్ కి సంబంధించిన అవగాహన, ఏర్పాట్లపై సమావేశాలు జరుగుతున్నట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. పెట్టుబడి అవకాశాలు, సాంకేతిక సహకారం, వ్యాపార అభివృద్ధి వంటి అంశాలు ప్రధాన చర్చలకు వస్తాయని పేర్కొన్నారు. సమ్మిట్ రాష్ట్రాన్ని ప్రపంచ దృష్టిలో నిలబెట్టే వేదికగా మారుతుందని, తెలంగాణ సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశంగా ప్రభుత్వం భావిస్తున్నదని నేతలు చెప్పారు. ప్రజా ప్రయోజనాలకు అనుకూలంగా ఈ సమావేశంలో వ్యూహాలు రూపొందించాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నట్లు సమాచారం.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేద న్యూస్, బోయినిపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి లోని దత్తాత్రేయ స్వామి వారిని పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ మిడ్ మానేరు ప్రాజెక్ట్, కావడం వల్ల దత్తాత్రేయ స్వామి ఆలయం చుట్టూ నీరు రావడం వల్ల దత్తాత్రేయ జయంతి రోజు దర్శనం కోసం వచ్చే భక్తులకు బోట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్లో ఉందన్నారు.దత్తాత్రేయ స్వామి ఆశీర్వచనం అందరి పైన ఉండాలని స్వామివారిని వేడు కోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి దత్తత్రేయ స్వామి ఆశీర్వచనం కావాలన్నారు.ప్రజాహితం కోరే వారందరిని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి, అనేక సందర్భాల్లో చెప్తున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లో కూడా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాట్లాడుతూ దత్తత్రేయా జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు గత మూడు రోజులుగా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తరుపున భక్తలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మన ప్రాంతం లోని రాజన్న ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, దేవాదాయ శాఖ మంత్రుల, సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రూ.150 కోట్లతో రాజన్న, ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు భక్తులందరికీ దత్తత్రేయా స్వామి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

# గుమ్మడి నర్సయ్య జీవితంపై సినిమా ప్రారంభం

**హైదరాబాద్, వేద న్యూస్ :**

తెలంగాణ ఆదివాసీ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కవిత కళ్వకుంట్ల పాల్గొన్నట్లు సమాచారం. ఐదు సార్లు ప్రజా మద్దతు అందుకున్నప్పటికీ సాధారణ జీవన విధానం కొనసాగించిన నర్సయ్య వ్యక్తిత్వం ఈ చిత్రానికి ప్రధాన నేపథ్యమవుతోంది. తెలంగాణ సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా ఈ కథ పెద్ద తెరపైకి రావడం ప్రతి తెలంగాణవాడికి గర్వకారణమని కవిత చెప్పారు. ఆదివాసీ నాయకత్వం, ప్రజా సేవ, సాదాసీదా జీవితం వంటి విలువలను దేశానికి పరిచయం చేయడంలో ఈ సినిమా ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.సినిమా విజయవంతం అయితే ప్రజల్లో నాయకత్వం, సామాజిక సేవ, సరళ జీవన విధానం గురించి చైతన్యం పెరుగుతుందని భావిస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు ఈ కథ ప్రేరణనిస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్ర, ఆదివాసీ సమాజం, ప్రజా నాయకత్వం వంటి అంశాలను సమగ్రంగా చూపించే ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలని కవిత మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆమె పాల్గొనడం చిత్రం బృందానికి ఉత్తేజాన్నిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

# అమెరికా అగ్ని ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

**వేద న్యూస్ డెస్క్ :** అమెరికాలో జరిగిన అగ్ని ప్రమాదంలో హైదరాబాద్ యువతి కన్నుమూసింది. భారతీయ కాలమానం ప్రకారం గురువారం రాత్రి అల్బనీ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సహజా రెడ్డి మంటల్లో చిక్కుకుని మరణించింది. ఆమె మరణవార్తను హైదరాబాద్ జీడిమెట్లలో నివాసం ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు అమెరికా అధికారులు సమాచారం అందించారు.జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతం గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి హైదరాబాద్‌లోని టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పనిచేశారు. ఇటీవల డిప్యూటేషన్‌పై హైదరాబాద్‌కు వచ్చారు. కొన్నాళ్లుగా ఈ కుటుంబం హైదరాబాద్ జీడిమెట్లలోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటోంది. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు సహజా రెడ్డి కొంతకాలం కిందట ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లింది. అల్బనీ ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో స్నేహితులతో ఉంటుంది. అయితే గురువారం రాత్రి సహజారెడ్డి ఉంటున్న అపార్ట్‌మెంట్ పక్కనున్న మరో భవనానికి మంటలు అంటుకున్నాయి. అవే మంటలు వీరి అపార్ట్‌మెంట్‌కు కూడా వ్యాపించాయి. ఆ సమయంలో నిద్రలో ఉన్న సహజా రెడ్డి మంటల్లో చిక్కుకుని మృతి చెందింది. చదువు పూర్తి అవుతున్న సమయంలో ఇలా అగ్నిప్రమాదానికి గురవ్వడంతో సహజా రెడ్డి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

వేద న్యూస్

ఆదివారం డిసెంబర్ 07, 2025

# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**– ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**



రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం పర్వతగిరి, రాయపర్తి మండల కేంద్రాల్లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల్లో వేర్వేరుగా పిఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల పోలింగ్ పక్కడ్బందీగా నిర్వహణకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడతలో గల మూడు మండలాలైన వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి లలో ఈనెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ కు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసిన క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని చెప్పారు. కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు ప్రిసైడింగ్ అధికారులు తప్పకుండా సమయానికి హాజరై సంబంధిత గ్రామపంచాయతీకి సంబంధించిన స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎన్నికల సామాగ్రిని సక్రమంగా తనిఖీ చేసి బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్ కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉపసర్పంచ్ ఎన్నిక ధ్రువపత్రాల జారీ వంటి కార్య క్రమాలు అన్ని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైటింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించడం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం, పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యతేనని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఎంపీడీవోలు కిషన్, శంకర్ నాయక్ తాహసిల్దారులు శ్రీనివాస్, వెంకట్ స్వామి పిఓలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారపల్లి క్రాంతికుమార్ బి ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ దేశానికి భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన మేధావి బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ దేశ ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారానే స్వేచ్ఛ సమానత్వం, హక్కులు లభిస్తున్నాయి కాబట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అదేవిధంగా ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కావాలని పోరాటం చేసి మనకి ఇచ్చిన మహా మేధావిని వారి ఆలోచనలను అనుసరించాలి, వారు వేసిన బాటలో నడవాలని ఈ సందర్భంగా అన్నారు. తరువాత ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించిన మహనీయులు వారి ఆలోచనలే ఈరోజు రిజర్వేషన్ ఫలితంగా అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, దళిత నాయకులు అరికెళ్ల దేవయ్య, బి ఎస్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్, శాయంపేట మండల అధ్యక్షులు సుధాకర్, దళిత నాయకులు పెండెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మద్దతుదారులుగా బరిలో ఉన్నాం

**వేద న్యూస్,కాసిపేట:**



కాసిపేట మండలంలోని పెద్దనపల్లి, రొట్టెపల్లి గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు వేముల కృష్ణ, ఆత్రం కళావతి కీలక వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఓరియంట్ అదానీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు నాయకత్వంలోనే తాము పోటీలోకి దిగామని వారు పేర్కొన్నారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ తమరిని ఎమ్మెల్యే వినోద్ ప్రకటించారన్న స్థానిక నాయకుల వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, అవి పార్టీ కొరకు కాదు వ్యక్తిగత ప్రమోషన్ కొరకు చేస్తున్న చవకబారు రాజకీయాలని తీవ్రంగా ఎద్దేవా చేశారు. తమ అభిప్రాయం లేకుండా, తమతో చర్చించకుండా ఇతరులు అభ్యర్థులుగా ప్రకటించడం పార్టీ నియమ నిబంధనలను అవమానపరచడమేనని విమర్శించారు. "కాసిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితే అది ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలోనే జరిగింది" అని అభ్యర్థులు స్పష్టం చేశారు. అభ్యర్థులు లేక తమ మద్దతుదారుల పేర్లు ప్రకటించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పార్టీ శ్రేణుల్లో ఏకతా, సమన్వయం కోసం పనిచేయాల్సిన సమయములో ఇలాంటి వ్యవహారాలు మంచిది కాదని అన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రేమ్ సాగర్ రావు అదానీ సిమెంట్ కంపెనీ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ జెండా మండలంలో ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్డీవో లో నత్తనడకగా సాగుతున్న పనులు..!

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రైతు బండారి శ్రీనివాస్‌కు సంబంధించిన పట్టాభూమి, ఆన్‌లైన్ భూరికార్డుల్లో ప్రభుత్వ భూమిగా తప్పుగా నమోదై ఉండటంతో ఆయన షాక్‌కు గురయ్యారు. వెంటనే ఈ విషయమై ఎమ్మార్వో కార్యాలయాన్ని సంప్రదించ గా, భూభారతి ద్వారా దరఖాస్తు చేయాలని సూచించడంతో, అన్ని పత్రాలతో దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. దరఖాస్తు అనంతరం సంబంధిత ఆర్ఐ ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి, పాత పహాణీలు, పట్టాదారుల వివరాలు, ఇతర రికార్డులను పరిశీలించి పూర్తి నివేదికను సిద్ధం చేసి ఆర్డీవో కార్యాలయానికి పంపినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. తన వంతుగా చేయవలసిన ప్రక్రియ మొత్తం పూర్తిచేసినప్పటికీ, ఫైల్ పంపి మూడు నెలలు అవుతున్నా అధికారుల నుండి ఎటువంటి నిర్ణయం లేకుండా పెండింగ్‌లోనే ఉండటంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫైల్ పురోగతిపై తెలుసుకునేందుకు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లగా, సెక్షన్ అధికారిని కలవాలని చెప్పారని, అక్కడ విచారించగా ఎమ్మార్వో సంతకాలు లేవు అంటూ తిరిగి తీసుకెళ్లి సంతకాలు చేయించుకోవాలని సూచించారన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో సంతకాలు తీసుకుని మళ్లీ ఆర్డీవో కార్యాలయంలో ఫైల్ సమర్పించినట్లు తెలిపారు. అయితే నెల రోజులు గడిచిన తర్వాత మళ్లీ విచారించగా, "రేపు కలెక్టర్‌కు ఫార్వర్డ్ చేస్తాం"ని చెప్పిన అధికారులు, ఇప్పటివరకు ఫైల్‌ను కలెక్టర్ కార్యాలయానికి పంపని పరిస్థితి నెలకొని ఉందని వాపోయారు. ఈ జాప్యంతో భూమి విక్రయం, రిజిస్ట్రేషన్, అప్పుల అవసరాలు వంటి కీలక వ్యవహారాలన్నీ నిలిచిపోయాయని, దీని వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయంలో పనులు పూర్తిగా నత్తనడకగా సాగుతున్నాయని ఆరోపించిన శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ముఖ్యంగా ఆర్డీవో వెంటనే స్పందించి భూరికార్డుల్లోని తప్పును సరిదిద్దాలని, తన పట్టా భూమిని చట్టబద్ధంగా మళ్లీ నమోదు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**వేద న్యూస్, కాసిపేట:**



మంచిర్యాల జిల్లా దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీ, విక్రయాలపై పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. ఈ మేరకు లంబాడ తండా (డి) గ్రామ శివారులో గుడుంబా స్థావరాలపై ఎస్ఐ గంగారాం సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్థానిక సమాచారంతో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న గుడుంబా తయారీ కేంద్రాన్ని పోలీసులు గుర్తించి, అక్కడ ఉన్న 1,500 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీ పరికరాలు, డ్రములు తదితర సామగ్రిని ధ్వంసం చేశారు. అక్రమంగా మద్యాన్ని తయారు చేసి విక్రయిస్తున్న వారికి ఇకపై ఉపశమనం ఉండబోదని ఎస్ఐ గంగారాం స్పష్టం చేశారు. తనిఖీల అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన ఎస్ఐ గంగారాం, గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారీలో పాల్గొన్నా, అమ్మినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ మద్యాన్ని నిర్మూలించడంలో భాగస్వాములై గ్రామాన్ని సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచాలని కోరారు. దేవాపూర్ పోలీసుల చర్యలతో గ్రామ ప్రజల్లో అవగాహన పెంపొందడంతో పాటు అక్రమ కార్యకలాపాలపై భయం నెలకొంది.

# అత్యవసర సమయంలో సరైన చికిత్స

**– నిలకడగా పేషెంట్ ఆరోగ్యం**

**– ల్యాపరోస్కోపిక్ సిస్టెక్టమీ చేసిన 'రిషిక' తల్లిపిల్లల ఆస్పత్రి వైద్యులు**

**వేద న్యూస్, జమ్మికుంట:**

అత్యవసర సమయంలో ఓ పేషెంట్‌కు సరైన వైద్యం చేసి 'రిషిక' తల్లిపిల్లల ఆస్పత్రి వైద్యులు ఓ ప్రాణం నిలబెట్టారు. వివరాల్లోకెళితే..నర్సింనపల్లికి చెందిన స్వరూపకు కొద్ది రోజుల క్రితం తీవ్రమైన కడుపు నొప్పి రాగా, ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించారు. అక్కడ మందులను మాత్రమే ఇచ్చారు. అయితే, ఆమెకు నొప్పి నయం కాకపోగా, మరింత తీవ్రతరం కావడంతో, తీవ్ర కడుపు నొప్పి, నిద్రాహారస్థితితో రిషిక తల్లిపిల్లల ఆస్పత్రికి ట్రీట్‌మెంట్ కోసం వచ్చారు. ఆసుపత్రిలో కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా.జ్యోతి రెడ్డి పేషెంట్‌ను పరీక్షించి, రేడియాలజిస్ట్ సహకారంతో చేసిన రోగ నిర్ధారణ చేశారు. రోగికి పగిలిన రక్తస్రావం కలిగిన అండాశయ కిస్టు కారణంగా పొట్టలో రక్తస్రావం షాక్ వచ్చినట్లు గుర్తించారు. రోగిని వెంటనే స్టెబిలైజ్ చేసి అత్యవసర శస్త్రచికిత్స కోసం తరలించారు. లాపరొస్కోపిక్ ఓవరీయన్ సిస్టెక్టమీ శస్త్రచికిత్స నిర్వహించగా, రక్తస్రావం నియంత్రణలోకి వచ్చింది. రోగి ప్రాణాన్ని విజయవంతంగా రక్షించారు. దీంతో అత్యవసర సమయంలో చక్కటి వైద్యం అందించిన రిషిక తల్లిపిల్లల ఆస్పత్రి వారికి పేషెంట్ బంధువులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్, వైద్య బృందం చేసిన వేగవంతమైన చర్యలు, సమయానుకూల రోగ నిర్ధారణ, సరైన చికిత్స., రోగి ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషించాయని పేషెంట్ అటెండెంట్స్ వెల్లడించారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి




**– సీపీ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ప్రశాంతమైన వాతావరణం నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో తనిఖీ చేశారు. శనివారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్పెషల్ గ్రేవ్,ఎస్టీ. ఎస్సీ, పెండింగ్ కేసులతో పాటు, కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. చివరగా కాజిపేట్ కాజీపేట డివిజన్ పోలీస్ అధికారులతో సిపి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై అలసత్వం వహించవద్దని వరంగల్ సిపి అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, కాజీపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, సుధాకర్ రెడ్డి, చేరాలు, శ్రీధర్ రావు, పులి రమేష్ పాల్గొన్నారు.

# ప్లేట్స్ పంపిణీ



**వేద న్యూస్, చొప్పదండి :**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి మరియు లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోజు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు రూ. 10 వేలు విలువ గల స్టీల్ ప్లేట్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా చొప్పదండి మండల తహశీల్దార్ నవీన్ కుమార్ హాజరై మాట్లాడుతూ చొప్పదండి లయన్స్ క్లబ్ పేద విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. అలాగే విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయి కి ఎదగాలి అని పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది లక్ష్మికాంతం, సెక్రటరీ దూసరాము, కోశాధికారి జగన్, క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి రాజు, రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, జోన్ చైర్మన్ చింతల రవి, క్యాబినెట్ సభ్యులు ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కృష్ణహరి, లక్ష్మయ్య, సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డిజి స్కూల్లో గ్రాండ్ ఫ్యాషన్ పరేడ్


**వేద న్యూస్, కరీంనగర్ :**




స్థానిక అశోక్ నగర్ లోని ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో పిల్లల ఫ్యాషన్ పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహి స్తామని, ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించ డానికి సహాయపడుతుందని ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్ చార్జ్ శశిధర్ తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అన్ని విధాలుగా వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

వేద న్యూస్ ఆదివారం డిసెంబర్ 07, 2025

## కాసిపేట కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**వేద న్యూస్, కాసిపేట:**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతు న్నాయి. స్థానికంగా ప్రభావశీలమైన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఎస్కే కరీం (మైనారిటీ నాయకులు), గంగదరి రాజేశం (సీనియర్ నాయకులు) కాంగ్రెస్ పార్టీలో చేరి కొత్త ఊపు తీసుకొస్తున్నారు. కాసిపేటలో కాంగ్రెస్ శక్తిని పెంచే దిశగా జరిగిన ఈ చేరికలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. గత కొంతకాలంగా మండలంలో ప్రజలతో చురుకుగా మమేకమై, గ్రామస్థులతో బలమైన అనుబంధం కలిగి ఉన్న ఈ ఇద్దరు నాయకుల కాంగ్రెస్‌లో చేరికతో పార్టీ కార్యర్తల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ మార్పు సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ప్రజల ఆవశ్యకతలు, గ్రామాల అభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా నిజమైన పోరాటం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నాం. కాసిపేట అభివృద్ధి కోసం పనిచేస్తాం అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు శ్రేణులు ఈ చేరికలను స్వాగతిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ బలోపేతానికి ఇది కీలకమని అభిప్రాయపడ్డాయి.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– డిఎస్పీ నాగేంద్రచారి**





**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఇల్లంత కుంట మండలంలో కందికట్కూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో రూరల్ సిఐ మొగిలి, ఎస్ఐ లు అశోక్, ఉపేంద్ర చారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాల రక్షణలో అప్రమత్తత అవసరం

- డిజిటల్ లావాదేవీలతో ప్రమాదాలు పెరుగుతున్నాయి
- వ్యక్తిగత వివరాల పరిరక్షణ అత్యంత ముఖ్యం
- ప్రజల సహకారంతో మోసాల నివారణ సాధ్యంతెలంగాణ పోలీసు శాఖ





**వేద న్యూస్ డెస్క్:**

ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ లావాదేవీలు వేగంగా పెరుగుతుండటంతో పాటు ఆర్థిక మోసాలకు గురయ్యే సంఘటనలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రజలు తమ బ్యాంకు ఖాతాల్లో జరిగే మార్పులను క్రమం తప్పకుండా గమనించాలని తెలంగాణ పోలీసు శాఖ సూచించింది. అనుమానం కలిగించే లావాదేవీలు కనిపించినప్పుడు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లోనే కాదు గ్రామాల్లో కూడా మొబైల్ ద్వారా డబ్బు పంపడం, స్వీకరించడం సాధారణం అవుతున్న నేపథ్యంలో మోసగాళ్లు కొత్త మార్గాలను ఉపయోగించి ప్రజలను మభ్యపెడు తున్నారని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ పాస్‌వర్డ్, వ్యక్తిగత రహస్య వివరాలు మరియు గోప్యమైన సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని అధికారులు హెచ్చరించారు. తెలియని వ్యక్తుల కాల్స్ మరియు సందేశాలపై నమ్మకం ఉంచవద్దని విజ్ఞప్తి చేశారు. తెలియని కోడ్‌లు లేదా లింకులు సందేశాల ద్వారా పంపించే పరిస్థితుల్లో వాటిని తెరవడం లేదా స్కాన్ చేయడం ప్రమాదకరమని అధికారులు తెలిపారు. అలాంటి చర్యల వల్ల ఖాతాలోని డబ్బు అక్రమంగా తీసుకునే అవకాశాలు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. సందేహాస్పద పరిస్థితుల్లో వెంటనే పోలీసులకాని బ్యాంకులకాని సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలను నివారించడానికి ప్రతి వ్యక్తి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లోనే కాదు గ్రామాల్లో కూడా మొబైల్ ద్వారా డబ్బు పంపడం, స్వీకరించడం సాధారణం అవుతున్న నేపథ్యంలో మోసగాళ్లు కొత్త మార్గాలను ఉపయోగించి ప్రజలను మభ్యపెడు తున్నారని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ పాస్‌వర్డ్, వ్యక్తిగత రహస్య వివరాలు మరియు గోప్యమైన సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని అధికారులు హెచ్చరించారు. తెలియని వ్యక్తుల కాల్స్ మరియు సందేశాలపై నమ్మకం ఉంచవద్దని విజ్ఞప్తి చేశారు. తెలియని కోడ్‌లు లేదా లింకులు సందేశాల ద్వారా పంపించే పరిస్థితుల్లో వాటిని తెరవడం లేదా స్కాన్ చేయడం ప్రమాదకరమని అధికారులు తెలిపారు. తమ ఖాతాల వివరాలను తరచూ పరిశీలించడం, అనుమానాస్పద లావాదేవీలపై స్పందించడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలు జాగ్రత్తగా వ్యవహరిస్తే డిజిటల్ వేదికలు సురక్షితంగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

## పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ

**వేద న్యూస్, కాసిపేట:**



శ్రీరాంపూర్ అమ్మ భగవాన్ సేవ సమితి, శ్రీరాంపూర్ సభ్యులు సమ్మన్న కూతురి పుట్టినరోజు పురస్కరించుకొని మానవతా సేవకు నిదర్శనంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీపూర్, సోనాపూర్ జెండగూడేం, పాత తిరుమలాపూర్ గ్రామాల పరిధిలోని కొలంలకు దుప్పట్లు అందజేస్తూ శీతాకాలంలో వారికి సహాయంగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని సమాజ సేవ కార్యకర్తలు ఎంబడి కిషన్, పాయిలి మల్లేష్, రాజమల్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి కొలంను సందర్శించి, అవసరమైన వారికి దుప్పట్లు అందిస్తూ సేవారాధనగా కార్యక్రమాన్ని చేపట్టడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. దుప్పట్లు పంపిణీ అనంతరం కార్యక్రమంలో మాట్లాడిన సమ్మన్న ,"వారిని కలవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. నిజమైన సేవ అంటే ఇలాంటి కార్యక్రమాల్లో వారికి అవసరమైన సమయంలో తోడుగా ఉండడమే. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలనుకుంటున్నాను" అని తెలిపారు. అమ్మ భగవాన్ సేవ సమితి చేపట్టిన ఈ కార్యక్రమం పుట్టినరోజును ఒక సేవా సందర్భంగా మార్చి సామాజిక బాధ్యతను గుర్తుచేసిందని గ్రామస్థులు అభినందించారు.

## రాష్ట్ర హక్కులపై ఎంపీల మౌనం పై శర్మిల విమర్శ

- విభజన హామీల అమలుపై నిరాశ వ్యక్తీకరణ
- కేంద్ర నాయకత్వానికి లోబడుతున్నారని ఆరోపణ




**అమరావతి, వేద న్యూస్:**

దేశ రాజధానిలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు రాష్ట్ర హక్కులపై స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని వై ఎస్ శర్మిల వ్యాఖ్యానించారు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాల్సిన స్థానాల్లో మౌనం పాటించడం వారి బాధ్యతారాహిత్యాన్ని చూపుతున్నదని ఆమె అన్నారు. విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేరక ఎన్నో సంవత్సరాలు గడిచినా రాష్ట్ర నేతలు వాటి సాధన కోసం ముందుకు రావడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే వ్యక్తిగత రాజకీయాలు, పదవులు, అనుకూలతలను కీలకంగా భావిస్తున్న ధోరణిపై శర్మిల అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర నాయకుల ప్రసంగాల సమయంలో మాత్రమే చప్పట్లు కొడుతున్నారని, ప్రజల ఆందోళనలపై చర్చించాల్సిన బాధ్యతను విస్మరించారని ఆమె విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలపై ఏకత్వం ప్రదర్శించాల్సిన చోట నాయకులు వేరే రాజకీయ సమీకరణాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజల విశ్వాసానికి విరుద్ధమని శర్మిల తెలిపారు. పార్టీలు వేర్వేరు అయినా తెలంగాణకు చెందిన ఎంపీలు కేంద్రానికి లోబడుతున్నారని, ప్రజా హక్కుల కోసం పోరాడే ధైర్యం కనిపించడం లేదని ఆమె అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు నిజమైన ధోరణి ప్రదర్శించి రాష్ట్ర ప్రయోజనాల కోసం గళం వినిపించాలని శర్మిల సూచించారు.

## అవినీతి నిరోధక వారపు కార్యక్రమాలు ప్రారంభం




**సంగారెడ్డి, వేద న్యూస్:**

అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఈ నెల మూడు నుండి తొమ్మిది వరకు అవినీతి నిరోధక వారాన్ని పాటిస్తోంది. అవినీతి వ్యతిరేక అవగాహన పెంపు, బాధితులకు చట్టపరమైన సహాయం అందించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సమక్షంలో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించబడ్డాయి. ఈ పోస్టర్లలో లంచం డిమాండ్ లేదా అవినీతి సంబంధిత సమాచారం అందించడానికి ఉచిత టోల్ ఫ్రీ నంబర్ ఇవ్వబడింది. ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి జిల్లా స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అవినీతి సంబంధిత సమాచారాన్ని అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు స్పష్టం చేశారు. అవినీతి వ్యవస్థను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని విజ్ఞప్తి చేశారు. లంచం డిమాండ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు అక్బీ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సామాజిక న్యాయం, ప్రజా పరిపాలనలో పారదర్శకత సాధించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడానికి ప్రజలు మరియు యంత్రాంగం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తిస్తే సమాజం శుభ్రం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

**రాజన్న సిరిసిల్ల జిల్లా వేద న్యూస్:**




రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని వేణుగోపాలపూర్, బాలమల్లుపల్లె, గండిలచ్చపేట గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ నెల 2వ తేదీన నామినేషన్ల స్వీకరణ పూర్తి కాగానే సర్పంచ్, వార్డు స్థానాలకు బాలమల్లుపల్లెలో సర్పంచ్, ఆరు వార్డులకు సింగిల్ డిజిట్ నామినేషన్లు, వేణుగోపాలపూర్ సర్పంచ్ స్థానానికి, 5 వార్డు స్థానాలకు సింగిల్ డిజిట్ నామినేషన్లు రావడంతో ఏకగ్రీవానికి కలెక్టర్ పరిశీలనకు అధికారులు పంపించారు. వాటిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ అనుమతి ఇవ్వగానే బాలమల్లుపల్లె, వేణుగోపాలపూర్ గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు బాలమల్లుపల్లె గ్రామ సర్పంచ్‌గా యాద ఎల్లయ్య యాదవ్, వేణుగోపాలపూర్ సర్పంచ్‌గా జూపల్లి రామదేవి ఏకగ్రీవమైనట్లు తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడంతో బాలమల్లుపల్లె, వేణుగోపాలపూర్ గ్రామాల్లోని ఉప సర్పంచ్ కోసం శనివారం నాడు ఎన్నికలు సైతం నిర్వహించారు. బాలమల్లుపల్లెలో ఉపసర్పంచ్ దొరగల్ల రాజు, వేణుగోపాలపూర్ ఉపసర్పంచ్‌లింగంపల్లి ప్రదీప్ కుమార్‌లను ఎన్నుకున్నారు. గండిలచ్చపేట ఇద్దరు సర్పంచ్ అభ్యర్థుల ఉపసంహరణతోతంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠగా మారింది. సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు జంగిటి అంజయ్య, నీరటి బాబు, బల్లెపు ప్రశాంత్‌లు నామినేషన్లు వేశారు. 8 వార్డు స్థానాలకు సింగిల్ డిజిట్ నామినేషన్లు దాఖలయ్యాయి. శనివారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండటంతో బల్లెపు ప్రశాంత్, నీరటి బాబు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో సర్పంచ్ స్థానానికి జంగిటి అంజయ్య నామినేషన్ ఒక్కటే ఉండటంతోపాటు 8 వార్డు స్థానాలకు సింగిల్ డిజిట్ నామినేషన్లు రావడంతో కలెక్టర్ పరిశీలనకు పంపినట్లు ఎంపీడీవో లక్ష్మినారాయణ తెలిపారు. కలెక్టర్ అనుమతి రాగానే ఏకగ్రీవంగా ప్రకటించి, ఉపసర్పంచ్ ఎన్నిక సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు

## తిరుమల బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం

**అమరావతి, వేద న్యూస్:**



ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ కు చెందిన ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబురావు అనుముల, శశాంక్ అనుముల అనే ఇద్దరు భక్తులు శనివారం తిరుమలబర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు దాతలు హైదరాబాద్ లోని టీటీడీ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడుకు చెక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, తదితరులు పాల్గొన్నారు. టీటీడీకి ఒక రోజు ఆదాయం రూ. 3.68 కోట్లుతిరుమలలో శ్రీవారి హుండీకి శుక్రవారం రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 67,336 మంది భక్తులు దర్శించుకోగా 25,063 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందన్నారు.

వేద న్యూస్

ఆదివారం డిసెంబర్ 07, 2025

# భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం

**వేద న్యూస్ డెస్క్:**

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు శుక్రవారం విశాఖపట్నం వేదికైంది. రెండు జట్లు తలా విజయాన్ని సాధించడంతో సిరీస్ నిర్ణయాత్మ స్థితికి చేరింది. ఇలాంటి కీలక సందర్భంలో టీమిండియా అన్ని విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మ్యాచ్ మొత్తం మీద భారత ఆటగాళ్లు చూపిన ధాటికి సఫారీ జట్టు పూర్తిగా గందరగోళానికి గురైంది. దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకుని బాగా ఆరంభించినా, భారత బౌలర్లు మధ్య ఓవర్లలో వేగం పెంచి వరుస వికెట్లు తీసి పర్యాటక జట్టు పరుగుల ప్రవాహాన్ని ఆపేశారు. అయినప్పటికీ ఓపెనర్ క్వింటన్ డికాక్ అద్భుత శతకం సాధించడంతో వారి స్కోరు 270 పరుగుల వరకూ చేరింది. డికాక్ ఒక్కరే భారత బౌలర్ల



ధాటికి నిలబడగలిగాడు. కెప్టెన్ బవుమా, యాన్సెన్ వంటి కొందరు ఆటగాళ్లు కొంత ప్రతిఘటన చూపించినా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ ల వేగం, మలుపులతో చివరికి ఆ జట్టు ఒత్తిడికి లోనైంది. 270 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు భారత బ్యాటర్లు యుద్ధ ప్రాయం ప్రదర్శన కనబరిచారు. ఓపెనర్లు క్రీజులోకి రాగానే దక్షిణాఫ్రికా బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. ప్రతి బంతిని అంచనా వేసి, మైదానంలో గాపులను కను



గొంటూ ధైర్యంగా ఆడారు. ఓపెనర్ల మధ్య భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ సఫారీ బౌలర్లు ఆత్మవిశ్వాసం కోల్పోయారు. ఒకరు అర్ధశతకం దాటాక మరింత ఆత్మవిశ్వాసంతో బౌండరీలు, ఓవర్లలో పరుగులు సాధించగా, మరో ఓపెనర్ శతకం దిశగా పరుగులు పెంచాడు. ఒక దశలో దక్షిణాఫ్రికాకు ఎదురుదాడి చేసే అవకాశం ఉన్నా, భారత బ్యాటర్లు ఇచ్చిన అవకాశాలు లేకపోవడం వాళ్లను మరింత నిరుత్సాహానికి గురిచేసింది. శతకం చేసిన భారత స్టార్ బ్యాటర్ చివరి వరకు నిలిచి మరో గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. స్టేడియం అంతా ఆయన పేరు నినాదాలతో మార్మోగింది. రోహిత్, శుభ్మన్, విరాట్ మాదిరిగా నిలకడగా ఆడితే భారత్ ఏ లక్ష్యాన్నైనా ఛేదించగలదని మరోసారి రుజువైంది. చివరి దశలో మిడిల్ ఆర్డర్‌లోకి వచ్చిన మరో బ్యాటర్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడి అవసరమైన పరుగులను సునాయాసంగా పూర్తి చేశాడు. సిరీస్ ఫైనల్ మ్యాచ్ కావడంతో ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారత బ్యాటర్లు కొట్టిన ప్రతి బౌండరీకి స్టేడియం ఉత్సాహంతో ఉరకలు వేసింది. చివరకు భారత్ లక్ష్యాన్ని కొద్ది ఓవర్లు మిగిలుండగానే ఛేదించడంతో స్టేడియం ఉల్లాసంతో నిండిపోయింది. ఈ విజయంతో భారత్ సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. యువ బౌలర్లు చూపిన శ్రమ, అనుభవజ్ఞులైన బ్యాటర్లు అందించిన స్థిరత్వం మొత్తం జట్టు ప్రదర్శనను ఉన్నత స్థాయికి చేర్చాయని కోచ్ బృందం పేర్కొంది. రాబోయే పెద్ద సిరీస్‌లకు ఈ విజయం మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విశాఖ వేదికగా మరోసారి భారత జట్టు తన ఆధిపత్యాన్ని చాటుకుంది

# శుభ్‌మన్ గిల్‌కి పూర్తి ఫిట్‌నెస్

## – టీ20 సిరీస్‌కు టీమిండియాకు భారీ ఊరట



**వేద న్యూస్ డెస్క్:**

దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియాకు అత్యంత కీలకమైన శుభవార్త లభించింది. టీ20 సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పూర్తిగా కోలుకుని మళ్లీ జట్టులోకి రావడానికి సిద్ధమయ్యాడు. కోల్‌కతా టెస్టులో మెడ గాయం కారణంగా మధ్యలోనే రిటైర్ హర్ట్‌గా వెనుదిరిగి, టెస్టులువన్డే సిరీస్‌లను మిస్ చేసిన గిల్‌డ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన రీహాబిలిటేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. వైద్య బృందం గిల్ ఆరోగ్య స్థితిని నిరంతరం పరిశీలించగా, అన్ని పరీక్షల్లో అతను సత్వర కోలుకునే తీరు చూపించినట్టు నివేదికలు వెల్లడించాయి. ఫిట్‌నెస్ ప్రమాణాలన్నింటినీ సాధించడంతో, గిల్‌ను అధికారికంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి విడుదల చేయనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సమయంలో కూడా గిల్ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగడంతో, టీ20 సిరీస్‌లో గిల్ తిరిగి ఆడేందుకు హరిత సంకేతం లభించింది. కోల్‌కతా టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడి మ్యాచ్‌ను వదిలేయాల్సి వచ్చిన గిల్, టీ20 సిరీస్‌లో అతని పునరాగమనం జట్టు బ్యాటింగ్‌కు భారీ బలాన్నిస్తుంది. ప్రస్తుతం భారత్‌దక్షిణాఫ్రికా మధ్య . ఆ మ్యాచ్ ఫలితంతో వన్డే సిరీస్ విజేత నిర్ణయించబడుతుంది. ఆ తర్వాత డిసెంబర్ 9న కటక్‌లో మొదలయ్యే టీ20 సిరీస్‌లో గిల్ మళ్లీ నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు. డిసెంబర్ 11న న్యూ చండీగఢ్, 14న ధర్మశాల, 17న లక్నో, 19న అహ్మదాబాద్ వేదికగా మిగతా మ్యాచ్‌లు జరుగనున్నాయి. భారత ప్రేక్షకులు, క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సిరీస్‌లో గిల్ రాకతో జట్టుకు సరైన దిశ లభించనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏఎంబీ మాల్ సందడిలో హార్దిక్ పాండ్యా

**వేద న్యూస్ డెస్క్:**




తెలుగు రాష్ట్రాల అభిమానులను ఆకట్టుకున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, గురువారం హైదరాబాద్‌లో ప్రత్యేకమైన సందడి చేశాడు. ప్రిన్స్ మహేశ్ బాబు భాగస్వామ్యంతో నడుస్తున్న ప్రసిద్ధ ఏఎంబీ సినిమాస్ మాల్‌ను హార్దిక్ అకస్మాత్తుగా సందర్శించడంతో అక్కడ ఉన్న అభిమానులు ఉత్సాహంతో ఊగిపోయారు. థియేటర్ ప్రాంగణంలో కనిపించగానే హార్దిక్ చుట్టూ అభిమానుల సందడి పెరిగింది. చిరునవ్వులు చిందిస్తూ, పలువురితో ఫోటోలు దిగుతూ తన అభిమాన ప్రేమను చాటుకున్నాడు. ఈ సందర్శన వివరాలను ఏఎంబీ సినిమాస్ బృందం సోషల్ వేదికలో పంచుకుంటూ, "స్టేడియంలో సమరం చూపించే హార్దిక్‌డ వినోదానికి వస్తే కూడా తన స్టైల్ మరువడు. నిజమైన ఆల్‌రౌండర్" అంటూ పేర్కొంది. హార్దిక్, హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన తాజా సినిమా "ధురంధర్" ప్రత్యేక ప్రదర్శనను తిలకించేందుకు థియేటర్‌కు వచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆయన క్యాజువల్ లుక్‌లో కనిపించగా, అదే లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హైదరాబాద్‌లో హార్దిక్ ఉండటమే మరో ఆసక్తికర చర్చకు దారితీసింది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో బరోడా తరఫున ఆడేందుకు నగరానికి వచ్చిన అవకాశముందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది.

# ప్రశాంత్ నీల్‌అఖిల్ భేటీపై ఇండస్ట్రీలో హాట్ టాక్

**వేద న్యూస్ డెస్క్:**

అక్కినేని అఖిల్ తాజాగా దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో కలవడం సినీ వర్గాల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తించింది. ఈ భేటీతోపాటు రాబోయే రోజుల్లో ఇద్దరి కలయికలో భారీ ప్రాజెక్టు రాబోతుందన్న ప్రచారం మొదలై అభిమానుల్లోనూ, పరిశ్రమలోనూ ఉత్కంఠ పెరిగింది. అఖిల్ కెరీర్‌లో సరైన బ్రేక్ రావాల్సిన అవసరం ఉన్న సమయంలో ఇలాంటి మీటింగ్ జరగడం మరింత చర్చనీయాంశమైంది. అఖిల్ ప్రస్తుతం లెనిన్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీ తర్వాత ఏం చేస్తాడో అన్న ఆసక్తి కొనసాగుతుండగా ప్రశాంత్ నీల్‌అఖిల్ సమావేశం కొత్త ఊహాగానాలకు దారితీసింది. అయితే ఈ కాంబినేషన్‌లో సినిమా అనేది నిజం కాదని, కానీ కొత్త ప్రాజెక్టు మాత్రం ఖచ్చితంగా ఉందని ఫిలింనగర్ సమాచారం చెబుతోంది. ప్రశాంత్ నీల్ దగ్గర పనిచేసే కీలక సభ్యులలో ఒకరు అఖిల్‌తో సినిమా చేయడానికి ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై జరిగిన ప్రాథమిక చర్చలకే ఈ మీటింగ్ పరిమితమైందని వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశంలో సినిమాకు ఎవరు దర్శకత్వం వహించాలనే విషయంలో స్పష్టతకు వచ్చారని సమాచారం. ప్రశాంత్ నీల్ టీమ్ చివరి నిర్ణయం తీసుకున్న వెంటనే అధికారిక ప్రకటన విడుదల కానుంది. అఖిల్ ఈసారి మార్గం మార్చి కన్నడ డైరెక్టర్‌తో చేయబోయే ప్రయత్నం సినీ ప్రేక్షకుల్లో నూతన ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఆయన కెరీర్‌ను మలుపుతిప్పే ప్రాజెక్ట్ వస్తోందంటూ అభిమానులు ఇలాంటి



మీటింగ్ జరగడం మరింత చర్చనీయాంశమైంది. అఖిల్ ప్రస్తుతం లెనిన్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీ తర్వాత ఏం చేస్తాడో అన్న ఆసక్తి కొనసాగుతుండగా ప్రశాంత్ నీల్‌అఖిల్ సమావేశం కొత్త ఊహాగానాలకు దారితీసింది. అయితే ఈ కాంబినేషన్‌లో సినిమా అనేది నిజం కాదని, కానీ కొత్త ప్రాజెక్టు మాత్రం ఖచ్చితంగా ఉందని ఫిలింనగర్ సమాచారం చెబుతోంది. ప్రశాంత్ నీల్ దగ్గర పనిచేసే కీలక సభ్యులలో ఒకరు అఖిల్‌తోఎదురుచూస్తున్నారు. రాబోయే రోజుల్లో అఖిల్ నుండి ఏదైనా పెద్ద అప్‌డేట్ వచ్చే అవకాశం ఉందని ఫిలింనగర్ అంటోంది.

# కోహ్లీకి మరో రికార్డు..


## – సిరీస్ అవార్డుల్లో రెండోస్థానం!

**వేద న్యూస్ డెస్క్:**



వన్డే ఫార్మాట్లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాపై రెండు వన్డేల్లో శతకాలతో చెలరేగిన విరాట్.. వైజాగ్‌లో అర్ధ శతకంతో మెరిసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుకు ఎంపికయ్యాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో విరాట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలవడం ఇది పన్నెండోసారి. దాంతో.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ఈ అవార్డు గెలుచుకున్న రెండో క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు విరాట్. 11 పర్యాయాలు ఈ అవార్డు అందుకున్న శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్యను కోహ్లీ అధిగమించాడు. ఫార్మాట్ ఏదైనా సరే క్రీజులో ఉంటే పరుగుల వరదే అన్నట్టుగా ఆడే విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. తనకు ఎంతో అచ్చొచ్చిన ఈ ఫార్మాట్‌లో రికార్డు సెంచరీలు బాదిన కోహ్లీ.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజయాలతోనూ రికార్డు నెలకొల్పాడు. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో 302 రన్స్‌తో 12వసారి ఈ అవార్డు పట్టేశాడీ మాజీ కెప్టెన్. అయితే.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు గెలుపొందిన రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. క్రికెట్ గాడ్‌గా కోట్లాది మంది గుండెల్లో కొలువైన సచిన్ తన కెరీర్లో 15 సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. మరో నాలుగైదు సిరీస్‌లు ఆడితే మాస్టర్ బ్లాస్టర్ రికార్డు బ్రేక్ చేయడం ఖాయం. ఇప్పటికే వన్డే సెంచరీల్లో సచిన్‌ను దాటేసిన కోహ్లీ.. రాంచీలో 52వ వన్డే శతకంతో అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లలో అత్యధిక సెంచరీల వీరుడిగా అవతరించాడు. అయితే.. ఇప్పటికైతే వచ్చే వరల్డ్ కప్ 2027 లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు విరాట్. మూడు ఫార్మాట్లలో కలిపితే విరాట్ 22వసారి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గౌరవాన్ని స్వీకరించాడు.

# కల్కి 2లో ప్రియాంకా వచ్చేస్తుందా?




**వేద న్యూస్ డెస్క్:**

ప్రభాస్ ప్రధాన పాత్రలో వచ్చిన సైన్స్ ఫిక్షన్ మ్యాగ్నమ్ ఓపస్ కల్కి 2898 ఏడీ ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయాన్ని సాధించిన తర్వాత, సీక్వెల్ కల్కి 2పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సీక్వెల్‌లో దీపికాపదుకొనే కీలక పాత్రను ఎవరు పోషించబోతారన్న అంశంపై గత కొద్ది రోజులుగా ఊహాగానాలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రియాంకా చోప్రా పేరు బలంగా వినిపిస్తుంది. ప్రియాంకా తాజాగా వారణాసి చిత్రంతో మళ్లీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇలాంటి సందర్భంలో ఆమె కల్కి 2లో నటించబోతు ందన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే షూటింగ్ టైమ్‌లైన్, సెట్స్‌కు తన చిన్నారితో కలిసి హాజరవ్వడంపై ఆమె కొన్ని ప్రత్యేక నిబంధనలు పెట్టిందన్న సమాచారమూ వినిపిస్తోంది. దీపికాపదుకొనేకు సమానంగా భారీ పారితోషికం కోరుతోందన్న ప్రచారం కూడా వైరల్‌అవుతోంది. కానీ ఈ విషయంపై నిర్మాతల నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. అయినా ప్రియాంకా చేరికతో కల్కి 2 స్కేల్, గ్లోబల్ రేంజ్ మరింత పెరిగే అవకాశం ఉందనం సినీ వర్గాల అభిప్రాయం.

# నారి నారి నడుమ మురారి

## – శర్వానంద్‌కు హ్యాట్రిక్ విజయమా?



**వేద న్యూస్ డెస్క్:**

శర్వానంద్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న నారి నారి నడుమ మురారి చిత్రం సంక్రాంతి బరిలోకి వస్తుందని చిత్రబృందం తుది నిర్ణయం వెల్లడించడంతో, సినీ ప్రేక్షకులలో కొత్త ఉత్సాహం నెలకొంది. విడుదల తేదీ ప్రకటించాల్సి ఉన్నప్పటికీ, ఈ సినిమా సెలవుల సీజన్‌లో ప్రేక్షకులను ఆకర్షించబోతోందన్న నమ్మకం పెరుగుతోంది. శర్వానంద్ కెరీర్‌లో సంక్రాంతి కాలం ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టిన సందర్భం తెలిసిందే. గతంలో విడుదలైన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు సంక్రాంతి సందర్భంగా భారీ హిట్లుగా నిలిచాయి. ఇదే నేపథ్యంలో నారి నారి నడుమ మురారి కూడా ఆ విజయ పరంపరలో మరో అడుగువేస్తుందా..? అన్న ప్రశ్న అభిమాన వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. చాలా కాలంగా శర్వానంద్ పెద్ద విజయాన్ని అందుకోవాలనుకుంటున్న సమయం ఇది. అందువల్ల ఈ సంక్రాంతి అతనికి ఎంతటి మలుపు తీసుకువస్తుందనే దానిపై దృష్టి కేంద్రీకృతమైంది. సామజవరగమన ఖ్యాతిని తెచ్చుకున్న రామ్ అబ్బరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. భీమ్లానాయక్ చిత్రంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సంయుక్తా మీనన్, ఏజెంట్ చిత్రంలో నటించిన సాక్షి వైద్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073